కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శనివారం, 27 ఏప్రిల్ 2024

సంపుటి: 14, సంచిక: 22, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం

ఇవిఎలను గుడ్డిగా వ్యతిరేకించరాదు

అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి

ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి

సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26(నిఘా న్యూస్): వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడిరది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్ల పై దాఖల్కైన అన్ని పిటిషన్లను -మిగతా 2వ పేజీలో

రెండోదశ పోలింగ్ పూర్తి

ఎండల తీవ్రతతో ఉదయమే ఓటేసిన ఓటర్లు

త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్

మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు

ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి

02

హరీష్ రావుది...

పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. రైతులపై ప్రేమ ఉన్నట్లు హరీశ్‌రావు నాటకాలాడుతున్నారు. రాజీనామా పత్రం ఒకటిన్నర పేజీ రాశారు. నిజానికి అది ఒకటిన్నర లైను మాత్రమే ఉండాలి. అంతకు మించితే ఆమోదం పొందదు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెరలేపారని విమర్శించారు.

అగ్గిపెట్టె డ్రామా

ఇదో కొత్త డ్రామా తప్ప మరోటి కాదు

రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

రుణమాఫీ చేసి తీరుతాం..
నీ రాజీనామాను తీసుకుంటాం

హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26 (నిఘా న్యూస్): పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని -మిగతా 2వ పేజీలో

ప్రధాని ముఖంలో ఓటమి భయం

వేదికలపై ఏడ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు

దేశ సంపదను భడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు

కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం

కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్

బీజాపూర్,ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బీజాపూర్‌లో -మిగతా 2వ పేజీలో

ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం

సుప్రీం తీర్పుపై ప్రధాని మోడీ వెల్లడి

పాట్నా, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ -మిగతా 2వ పేజీలో

ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించిందే జగన్

పాన్నవోలుతో ఛార్జిషీటు వేయించింది నిజం కాదా

వైఎస్ వ్యతిరేకులంతా జగన్ వెన్నంటే ఉన్నారు

వైఎస్‌ను తిట్టిన వారే ఇప్పుడు నీకు చెల్లెమ్మలు

మరోమారు ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల

02

వేడెక్కిన తెలంగాణ రాజకీయం

రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్ రావు

గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్

సిఎం రాజీనామాతో రావాలని సవాల్

హైదరాబాద్,ఏప్రిల్26(నిఘా న్యూస్): ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను -మిగతా 2వ పేజీలో

భార్య తెచ్చిన 'స్త్రీధనం'పై భర్తకు హక్కులేదు

స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుంది

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): భర్తలకు తమ భార్యలు తీసుకువచ్చిన స్త్రీధనంపై నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆపద సమయాల్లో వాటిని ఉపయోగించినప్పటికీ, అది స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుందని సుప్రీంకోర్టు -మిగతా 2వ పేజీలో

ఆగస్ట్ 15తో సిద్దిపేటకు పట్టిన శని విరగడ

రాజీనామా లేఖ రెడీగా పెట్టుకో హరీష్ రావు

హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం

మోసం చేయాలనుకుంటే..అమరవీరుల స్థూపం యాదికొస్తది

హరీష్ డ్రామాలపై మండిపడ్డ సిఎం రేవంత్ రెడ్డి

సోషల్ మీడియా ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్26 (నిఘా న్యూస్): మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడ్కెనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాదంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు -మిగతా 2వ పేజీలో

ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా ఏఐసీసీ

కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుంది

కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది

కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26 (నిఘా న్యూస్): కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ -మిగతా 2వ పేజీలో

తెలంగాణలో మండుటెండలు

వచ్చే ఐదురోజులు వడగాలులు

గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు

పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ

వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం -మిగతా 2వ పేజీలో

కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ జారీ చేయలేదు

ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం

ఇంటర్నేషనల్ మోబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26(నిఘా న్యూస్): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ -మిగతా 2వ పేజీలో

వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

(మొదటిపేజీ తరువాయి)

కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడిరగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి÷ చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

భార్య తెచ్చిన 'స్త్రీధనం'పై భర్తకు హక్కులేదు

(మొదటిపేజీ తరువాయి)

పునరుద్ఘాటించింది. ఒక మహిళ పోగొట్టుకున్న బంగారానికి బదులుగా రూ.25 లక్షలు చెల్లించాలని ఒక వ్యక్తిని కోర్టు ఆదేశించింది. భర్తలు తమ భార్యలకు 'స్త్రీ ధన్'ని తిరిగి ఇవ్వాని న్నైతిక బాధ్యతను ఎత్తి చూపింది. తన వివాహం సమయంలో తన కుటుంబం 89 సవర్ల బంగారం గిఫ్టుగా ఇచ్చిందని, తన తండ్రి రూ. 2 లక్షల చెక్కుని తన భర్త బహుమతిగా ఇచ్చారని మహిళ పేర్కొంది. అయితే, తన బంగారు ఆభరణాలన్నింటిని తన భర్త స్వాధీనం చేసుకుని, భద్రపరిచే నెపంతో అతని తల్లికి ఇచ్చాడని చెప్పింది. అయితే, తన భర్త, అత్తగారు వారి ఆర్థిక సమస్యలను తీర్చుకోవడానికి తన బంగారాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంది. 2011లో కుటుంబ న్యాయస్థానం ఈ కేసును విచారించి మహిళ బంగారు ఆభరణాలని భర్త, అతని తల్లి దుర్వినియోగం చేశారని సదరు మహిళకు అనుకూలంగా తీర్పు చెప్పింది. అయితే, మహిళ తన వాదనల్ని రుజువు చేయలేదని పేర్కొంటూ కేరళ హైకోర్టు ఈ నిర్ణయాన్ని పాక్షికంగా రద్దు చేసింది. స్త్రీధనం అనేది మహిళ ఆస్తిగా మిగిలిపోతుందని, దానిపై భర్తకు నియంత్రణ ఉండదనే సూత్రాన్ని సమర్థిస్తూ ఆ మహిళ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. వివాహంలో నమ్మకం, పరస్పర అవగాహన అవసరమని, మొదటి నుంచి స్త్రీ తన భర్తను విశ్వసించలేదని భావించడం అసంభవమని కోర్టు పేర్కొంది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం విమర్శించింది. పెళ్లి ఫోటోలను చూస్తే సదరు మహిళ అత్తగారింటికి తగినంత నగలను తీసుకువచ్చినట్లు పేర్కొంది. కాలక్రమేణా జీవన వ్యయం పెరుగుదలను పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, 2009లో రూ. 8.90 లక్షల విలువైన 89 సవర్ల బంగారానికి బదులుగా మహిళకు రూ. 25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

తెలంగాణలో మండుటెండలు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. తెలంగాణలోఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడిరచింది. ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలలు వీస్తాయని చెప్పింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

రెండోదశ పోలింగ్ పూర్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోద్కెంది. కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్ నమోద్కెంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోద్కెంది. ఉదయం 7 గంటలకు మొదల్కెన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చోని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు. మరణించిన వారిలో ముగ్గురు ఓటర్లు కాగా.. ఒకరు పోలింగ్ ఏజెంట్ ఉన్నారు. పాలక్కాడ్‌లోని ఒట్టపాలెంలో 68 ఏళ్ల ఓటరు ఓటు వేసిన తర్వాత కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా ఒట్టపాలెంలో శుక్రవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద్కెంది. కోజికోడ్ టౌన్ బూత్ నంబర్ 16లో ఓ పార్టీ పోలింగ్ ఏజెంట్ అనీస్ అహ్మద్ (66) కుప్పకూలడంతో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందాడు. కోజికోడ్‌లో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద్కెంది.మలప్పురం జిల్లా తిరూర్‌లో,63 ఏళ్ల

మదర్సా ఉపాధ్యాయుడు ఓటు వేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. శుక్రవారం తిరుర్‌లో 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదేవిధంగా అలప్పుజా జిల్లా అంబలప్పుజాలో 76 ఏళ్ల వృద్ధుడు ఓటేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరణించాడు. అంబలప్పుజలో శుక్రవారం 33 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోద్కెంది.

మరోవైపు రెండో విడత ముమ్మరంగా సాగుతోంది. 13 రాష్ట్రాలలో 88 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో మధ్యాహ్నం 1గంటల వరకు సుమారు 35 శాతం పోలింగ్ నమోదైంది.

ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా ఏఐసీసీ

(మొదటిపేజీ తరువాయి)

కిషన్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ఇటలీకి చెందిన సోనియా గాంధీని దేశ ప్రధాని చేయాలని చూశారన్నారు. మా పార్టీ సోనియా ప్రధాని కావడాన్ని అడ్డుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ మారిందని ఆయన విమర్శించారు. ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ అని, దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్.. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను దేశ ప్రజలు వదులుకున్నారన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలు ఈ దరిద్రాన్ని మళ్లీ దరికి చేరనివ్వరని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఉండవని పిచ్చి వాదనలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ బ్రిటిష్ సంప్రదాయాలను కొనసాగిస్తుందన్నారు కిషన్ రెడ్డి. దేశాన్ని విభజించు, పాలించు విధానాన్ని అవలంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ వాళ్లు ఇటలీ కోసం పుట్టారు.. ఇటలీ కోసమే చస్తారన్నారు. అంతేకాకుండా..'ముస్లిం రిజర్వేషన్స్ ను ఏ ప్రాతిపాదికనా తీసుకువచ్చారు.. రాజ్యాంగాన్ని అవమానపరిచి.. జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని నడిపించారు.. బీజేపీ రిజర్వేషన్స్ తొలగిస్తుందని చెబితే నమ్మే వారు దేశంలో లేరు.. తప్పుడు ప్రచారాలతో కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంది.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్స్ కు ఎవరు గండీ కొడుతున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి.. రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న.. బీసీ రిజర్వేషన్స్ పేరుతో అన్యాయం జరగుతుందా కాదా చెప్పాలి.. తెలంగాణలో రిజర్వేషన్స్ పేరుతో తప్పుడు మాటలు చెబుతున్నారు.. మదమెక్కి మాట్లాడుతున్నారా.? దాదాపు 50 సీట్లు బీసీలకు ఇవ్వాలి.. అందులో 30 ఇచ్చారు.. మిగతా ఎంఐఎం పార్టీ తొత్తులకు ఇచ్చారు.. దమ్ము ధైర్యం ఉంటే.. ముస్లిం రిజ్వరేషన్స్ రద్దు చెయ్యి రేవంత్.. బీసీ సీట్లలో ముస్లింలకు సీట్లు ఇస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారు.. మీకు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు ఉందా.. మీది ఇటలీ కాంగ్రెస్.. మాది పక్కా లోకల్ పార్టీ.. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే చూస్తూ కూర్చుంటాం అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని మతపరమైన శక్తులకు, విదేశీ శక్తులకు పెద్దపీఠ వేస్తారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర కూడా కాంగ్రెస్ మీద ఎక్కడ ఆశ లేదు.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పటిష్టం చేశాం.. అంబేద్కర్ ను బ్రతికి ఉన్నప్పుడు అవమానించారు.. చనిపోయాక కూడా అవమానించారు.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బీజేపీనే కారణం.. పీవీ నరసింహారావు శవాన్ని పార్టీ ఆఫీస్ దగ్గరికి రానివ్వకుండా చేశారు సోనియా.. దివంగత ప్రధానులు అందరికీ ఢిల్లీలో ఘాట్ లు ఉన్నాయి.. కానీ పీవీకి లేదు.. మీరు అవమానించిన పీవీకి మేము భారతరత్నతో గౌరవించాం.. మాది రిజ్వరేషన్స్ తీసే పార్టీ కాదు.. రిజర్వేషన్స్ కల్పించే పార్టీ.. నిజంగా ఛార్జ్ షీట్ తీయాలంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపైన ఛార్జ్ షీట్ తీయాలి.. ముస్లిం రిజర్వేషన్స్ బారాబర్ తీసేస్తాం.. మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధం అని హై కోర్ట్ తీర్పు ఇచ్చింది.. హై కోర్ట్ చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు లేదు.. హై కోర్ట్ తీర్పుపైన సుప్రీం కోర్ట్ కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.. ప్యాంట్, టీ షర్ట్స్ వేసుకున్నంత మాత్రాన రాహుల్ గాంధీకి ఫాలోయింగ్ పెరగదు.. రాహుల్ గాంధీ పైన ట్రోల్స్ ను యువకులు ఎంజాయ్ చేస్తారు..' అని కిషన్ రెడ్డి తెలిపారు.

హరీష్ రావుది... అగ్గిపెట్టె డ్రామా

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. యూపీఏ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ అయ్యిందని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని ఉపాధి హామీరీ పథకం తెచ్చారని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆ విషయం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హెూం మంత్రినే సెక్రటేరియట్ లోకి రానివ్వలేదని ఆరోపించారు హరీశ్ కు దమ్ముంటే మెదక్ లో డిపాజిట్ తెచ్చుకోవాలని సూచించారు. కామెన్ సెన్స్ లేకుండా 10 ఏండ్లు పాలించారని విమర్శించారు. కేసీఆర్ ది నోరా మోరా మానసికంగా ఇబ్బందికి గురయ్యి మాట్లాడుతున్నారని విమర్శించారు. దళితులను కేసీఆర్ మోసం చేశారని కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు.

కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును

పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉ

ందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామమన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ విరీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడిరచారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బ్యాక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్టు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

వేడెక్కిన తెలంగాణ రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా విరీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు.

రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడిరచారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించ

కంచర్ల చూపు కూటమి పార్టీల వైపు..!

తూర్పులో ఎంవివికి చిక్కులు
గుణపాఠం నేర్చుకొని వైసిపి అధిష్ఠాన వర్గం

విశాఖపట్నం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): విశాఖ తూర్పు నియోజక వర్గంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. నియోజక వర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగి వున్న ప్రముఖ నిర్మాత, వైసిపి సీనియర్ నేత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావును తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీ వీ సత్యనారాయణ ఎన్నికల సమయంలో కలుపుకుని వెళ్లకుండా పక్కన పెట్టడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇటీవలే ఆరిలోవలో వైసిపి కార్యకర్త, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ వలంటీర్ అయిన అమర్ హత్య కేసులో నిందితులు వైసిపి కావడంతో ఎన్నికల సమయంలో వైసిపి కి మైనస్ గా మారింది. అచ్యుత రావు మాత్రం హత్య కేసులో నిందితులు ఏ పార్టీ వారయినప్పటికి కటినంగా శిక్షించాలి అని కోరడం అమర్ కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చింది. బలమైన సామాజిక వర్గం, సకల కళా కారులు సంఘానికి గౌరవాధ్యక్షుడు కావడం, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసిన కంచర్ల అచ్యుత రావును పక్కన బెడితే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎం వీ వీ సత్యనారాయణ గెలుపు అవకాశాలకు గండి కొడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గతంలో ఆయనకు ప్రజా రాజ్యం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి పరోక్షంగా టీడీపీ అభ్యర్థి వెలగ పూడి రామ కృష్ణ బాబు విజయానికి దోహద పడ్డారు అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. కొన్ని రోజులుగా వైసిపి అభ్యర్థి కంచర్ల అచ్యుత రావు ను ఎన్నికల వేల పక్కన పెట్టడం కంచర్ల వర్గాన్ని తీవ్రంగా కలిచి వేస్తుంది. తూర్పులో బలమైన ఓటు బ్యాంకు కలిగి వున్న కంచర్ల అచ్యుత రావు వైసీపీలో చేరడంతో కంచర్ల యువ సేన, ఇక్కడి కళాకారులు కూడా వైసిపికి అండగా నిలుస్తున్నారు. కానీ, మారిన రాజకీయ సమీకరణాలు కారణంగా అచ్యుత రావు కూటమి వైపు చూస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇదే జరిగితే టీడీపీ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వెలగ పూడి రామ కృష్ణ బాబు మరోసారి విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు.

అలాగే, ఆయనను పక్కన బెడితే వైసిపి అభ్యర్థి ఎంవీవీ భారీ మూల్యం చెల్లించక తప్పదు అని పలువురు విమర్శిస్తున్నారు. తూర్పులో వైసిపి జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి కానుక ఇద్దామని కృత నిశ్చయం తో వున్న కంచర్ల అచ్యుత రావు వంటి నేతలు ఇప్పుడు వైసిపి కి ఎంతయినా అవసరం అన్నది నిర్వివాదాంశం. అలాగే, ఆయన్ను ఒక వేళ కూటమి గాని అక్కున చేర్చుకుంటే జిల్లాలో మిగిలిన నియోజక వర్గంలలో కూడా ఆయన సామాజిక వర్గం ఓటు బ్యాంకు, కళాకారులు కూడా కూటమి అభ్యర్థులను గెలిపించడం ఖాయం అని చెప్పక తప్పదు. బ్రాహ్మణ, క్రైస్తవ, సంఘాలతో పాటుగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల వలసదారులు ఓట్లు తో పాటు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందుకున్న వారు విశాఖ జిల్లా వ్యాప్తంగా లక్షల్లో వున్నారు. ఈ ఓట్లు కూడా వైసిపికి గండి పడే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా వైసిపి అధిష్ఠాన వర్గం పెద్దలు స్పందించి కంచర్ల అచ్యుత రావు ను పార్టీలో సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు భావిస్తున్నారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

ఉప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎలిగేటి మోహన్ రెడ్డికి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి అభ్యర్థన మేరకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మోహన్ రెడ్డి వెల్లడించారు. ఎలిగేటి మోహన్ రెడ్డి అశోక్ లేలాండ్ సీనియర్ మేనేజర్ గా, హిందూజా ఫౌండ్రీస్ లిమిటెడ్ ప్రధాన కార్యదర్శిగా, ఫెడరేషన్ ఆఫ్ నార్త్ ఉప్పల్ కాలనీస్ జాయింట్ సెక్రెటరీగా పనిచేశారు. ఈ సందర్భంగా ఎలిగేటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లోకేందర్ రెడ్డి బండారి వెంకట్ రెడ్డి రమాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాగిడిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న

రామంతపూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రామంతపూర్ డివిజన్ శుక్రవారం గాంధీనగర్, శ్రీరామా కాలనీలో మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న అద్వర్యంలో బిఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్, డివిజన్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ నాయకులు రేపాక కుమారస్వామి, మధుసూదన్ రెడ్డి జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, సురం శంకర్,బొసాని పవన్, జహంగీర్, డాన్ శ్రీను శంకర్ అన్న, మద్దూరి శ్రీనివాస్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయ్ గౌడ్, సాగర్,రవి చేగురి శ్రీను, టోనీ అపీల్ శ్రీనివాస్, గొపి చారీ, వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి సంధ్య, జానకి,స్వప్నా, రాధమ్మ కుర్న లక్ష్మి,మంజుల భాగ్య, సబితా, ఉద్యమకారులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిమానాన్ని చూరగొన్న కాంగ్రెస్

ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ నాయకులు

బాలాపూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, చిక్కుళ్ళ శివప్రసాద్ కాంగ్రేస్ పార్టీ నాయకులు బేరా బాల్ కిషన్, పారుపల్లి దయాకర్ రెడ్డి, ఆకుల అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ డివిజన్ లోని చౌడి, శివాలయం పరిసర ప్రాంతాలు కుమ్మరి బస్తీ, బాపు నగర్, పోచమ్మ బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డ కొన్ని రోజులలోనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధికి కృషిచేస్తారని అన్నారు. కాంగ్రేస్ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషిచేసి, అత్యధిక మెజారిటీ సాధించుకొంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ నయీమ్, అలీ భాయ్, షఫీ, భాస్కర్ గుల్షన్, నాగేష్,నాగమణి, అరుణక్క, బాపునగర్ శ్రీనివాస్,కందాడి జంగారెడ్డి, లోడి నరసింహ గౌడ్, ఎన్ఎస్ యూఐ ఉపాధ్యక్షులు చింతకింది రంజిత్, మొగిళ్ళ మల్లేష్, శ్రీనివాస్, కందుల రాము, లక్ష్మయ్య, అయితగోని రమేష్ గౌడ్, ఐతరాజు రమేష్, అప్జల్, తదితరులు పాల్గొన్నారు

11 లక్షలతో అమ్మవారికి కిరీటం

విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు శ్రీనివాస రావు

గోకవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): స్థానిక దేవి చౌక్ లో శ్రీ కనక దుర్గమ్మ ఆలయం లో భక్తులకు పులిహోర ప్రసాదం వితరణ చేసినట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రతి శుక్రవారం నాడు స్థానిక దేవి చౌక్ లో వెలిసిన శ్రీ కనక దుర్గ అమ్మ వారి ఆలయం లో 50 కేజీల పులిహోర ప్రసాదన్ని భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా శ్రీ కనక దుర్గ అమ్మ వారి కిరీటం నిమిత్తం 11 లక్షలు రూపాయలు విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప తామర్ల రాంబాబు ఇనకోటి బాపన్నదొర వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాధరావు శర్మ,దేవిచౌక్ భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ పోలీసులకు రివార్డులు

నారాయణపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లాలోని మక్తల్, మాగనూరు, ధన్వాడ, నర్వ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులలో నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులను పిపిలు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి రివార్డ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడంలో మరియు నేరస్తులకు శిక్ష పడడానికి కృషి చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో పోటీపడి విధులు నిర్వర్తిస్తే రివార్డులు, అవార్డులు అవే వస్తాయని కష్టపడి అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. రివార్డ్స్ అవార్డ్స్ అందుకోవడానికి అధికారులు పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. రివార్డులు పొందిన అధికారులు డిఎస్పి ఎన్.లింగయ్య, ఎస్ బి సిఐ రమ్ లాల్, మక్తల్ సీఐ చంద్రశేఖర్, మక్తల్ ఎస్ఐ. భాగ్యలక్ష్మి రెడ్డి. మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్ఐ కుర్మయ్య, ధన్వాడ ఎస్సై రమేష్. డి సి ఆర్ బి ఎస్ఐ సునీత. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి కృష్ణ. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు. వేణుగోపాల్. కబీర్. రామాంజనేయులు రవీందర్ నాయక్.

విశాఖ పార్లమెంటుకు.. 33 నామినేషన్ల ఆమోదం

ఐదు తిరస్కరణ, ఒక దానిపై విచారణకు ఆదేశం

విశాఖపట్నం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి దాఖలైన మొత్తం 39 నామినేషన్లలో 33 పత్రాలకు పార్లమెంటు నియోజకవర్గ ఆర్.వో. జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆమోదం తెలిపారు. అర్హత లేని ఐదు నామినేషన్ పత్రాలను నిబంధనలను అనుసరించి తిరస్కరించారు. ఒక దానిపై విచారణకు ఆదేశించారు. పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్.వో,జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం నామినేషన్ల పరిశీలనా ప్రక్రియను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ ప్రక్రియలో ఒక్కో నామినేషన పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకున్నారు. అఫడివిట్ పత్రంలో సంతకం చేయని కారణంగా స్వతంత్ర అభ్యర్థి మెహబూబ్ సుభాన్ నామినేషన్ను తిరస్కరిస్తున్నట్లు ఆర్.వో. ప్రకటించారు. ఫార్మాట్ ప్రకారం దరఖాస్తు సమర్పించ లేనందున స్వతంత్ర అభ్యర్థి వియ్యపు గంగరాజు నామినేషన్, జై భీంరావు భారత్ పార్టీ అభ్యర్థిని నక్క సమ్మిగ్రేస్ నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తెదేపా, వైకాపా ప్రధాన అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా వేసిన మతుకుమిల్లి తేజశ్విని, బొత్స అనూషల నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు ఆర్.వో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా

బ్లూ ఇండియా పార్టీ తరఫున మురాల అరుణశ్రీ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి దేవర శంకర్ వేసిన నామినేషన్లలో ఫాం-ఎ,ఫాం-బి.పత్రాలు సరిగ్గా లేని కారణంగా ప్రపోజల్స్ సంతకాలను పరిగణనలోకి తీసుకొని స్వతంత్ర అభ్యర్థులుగా గుర్తించి ఆర్.వో. ఆమోదం తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పట్టపగలు రాజా రమేష్ పత్రాల్లో ప్రపోజల్స్ సంతకాలన్నీ ఒకేలా ఉండటంతో ఆర్.వో. అభ్యంతరం వ్యక్తం చేసి సంబంధిత అభ్యర్థిని వివరణ కోరారు. సంతృప్తి చెందని ఆర్ వో, సంబంధిత సంతకాల ధృవీకరణపై విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

యువతను మోసం చేసిన జగన్

- నూతన ఓటర్లతో ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ముఖా ముఖి
- హాజరైన టిడిపి ప్రొఫెషనల్ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని

గోకవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): గోకవరం శివారు కృష్ణుని పాలెం గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నూతన ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి ప్రొఫెషనల్ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని, కాకినాడ పార్లమెంటు జనసేన ఇంచార్జ్ తోట సుధీర్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్త ఓటర్లు మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా జగన్ రెడ్డి మోసం చేశారని మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, ఏర్పాటు చేస్తానని పాదయాత్రలో యువతను నమ్మించి మోసం చేశాడని రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అయిందని ఉపాధి కోసం పక్క రాష్ట్రాలు పోతున్నామని అన్నారు. ఇంట్లో సొంత చెల్లి తల్లి నమ్మని మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు ఎలా నమ్మాలని వారు జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తేజస్విని మాట్లాడుతూ జగన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం మరో శ్రీలంక కాకూడదని భావితరాలకు బంగారు భవిష్యత్తు వేయగల సత్తా సామర్థ్యం నాయకుడు చంద్రబాబు అని ఆయన వల్లే ఈరోజు మేము ఐటి రంగంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నామని అన్నారు. నియోజవర్గంలో జ్యోతుల నెహ్రూ ఉన్నత పదవులు కన్నా ఈ ప్రాంత అభివృద్ధి కోసమే పని చేసిన వ్యక్తిని చాగల నాడు పుష్కర, పురుషోత్తపట్నం, మల్లవరం వంటి ఎత్తిపోతల పథకాలతో పాటు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, ఐటిఐ కాలేజ్, మోడరన్ డిగ్రీ కాలేజ్, రోడ్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారని అటువంటి నాయకుడిని గెలిపించుకోవాలని మీ కొత్త ఓటు సైకిల్ గుర్తుపైన, గాజు గ్లాస్ గుర్తుపైనా వేసి గెలిపించాలని కోరారు. నెహ్రూ మాట్లాడుతూ తొలి ఓటుతో దేశ రాష్ట్ర భవిష్యత్తును మార్చాలని యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమని ఈరోజు యువతను అన్ని రకాలుగా మోసం చేసిన జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెబుదామని ఈ నియోజకవర్గంలో భారీ పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని నాలుగు ప్రధాన అంశాలు ప్రమాణంగా సాగునీరు త్రాగునీరు విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యమని నాకు ఈ ఎన్నికలు చివరి ఎన్నికలని కాబట్టి నన్ను గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు, భరత్ బాబు, ఉంగరాల రాము, దాసరి తమ్మన్న దొర, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన రాములు నాయక్

కారేపల్లి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): సింగరేణి మండలం భాగ్యనగర్ తండ కి చెందిన తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమీషనర్ జీవన్ లాల్, భుక్య రాంకిషోర్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొన్న రాములు నాయక్ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్ కోష్టన్ మెంబెర్ ఎండీ అనిఫ్ సూడా డైరెక్టర్ బండారు క్రిష్ణ నాయకులు అజ్మీర వీరన్న జూపల్లి రాము అదేర్ల రామారావు కరణ్ సింగ్ కోటి హారు తదితరులు పాల్గొన్నారు.

కాసాని గెలుపుకోసం ఇంటింటి ప్రచారం

శివాలయంలో ప్రత్యేక పూజలు

బాలాపూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా ప్రచారకమిటి అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్, ఉపాధ్యక్షురాలు సిద్ధాల లావణ్య ఆధ్వర్యంలో మీర్పేట్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మీర్పేట్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబానికి పరామర్శ

టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

గంభీరావుపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ కార్యకర్త అల్వాల రాజు కుటుంబాన్ని టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు శుక్రవారం పరామర్శించారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అల్వాల రాజు తండ్రి మైసయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో నర్మాల గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి కొండూరు పరామర్శించి, కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు. అధైర్య పడవద్దని అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునూరి రాజేందర్, సీనియర్ నాయకులు రాజబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా అబ్దుల్ బారి

పహాడీషరీఫ్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా జల్పల్లి మున్సిపాలిటీ పరిధి షాహీన్ నగర్ కు చెందిన అబ్దుల్ బారి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సులేమాన్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి తరపున ఆయన సతీమణి కావ్య కిషన్ రెడ్డి నల్లకుంట డివిజన్ లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ వై.అమృత, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కావ్య కిషన్ రెడ్డి నరసింహ బస్తీలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

-నల్లకుంట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):

అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

వలిగొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ చాగంటి శైలజ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులకు అసైన్మెంట్ యాక్టివిటీసీ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోగ్రెస్ కార్డులు అందజేయడం జరిగింది అంతేకాకుండా గర్భవతులు బాలింతలు తల్లులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మరియు మూడు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. మెదడు మానసికంగా 90 శాతం అభివృద్ధి చెందుతుందని అవకాశాలు కల్పిస్తూ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని వచ్చిన పిల్లలకు మానసికంగా శారీరకంగా ఎదగడానికి పిల్లలకు మంచి పోషక ఆహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ జి.వాణిశ్రీ అంగన్వాడీ టీచర్స్ సలిగంజి మన్నెమ్మ, చిత్తాపురం అంగన్వాడి టీచర్ ఆర్ మంజుల ముద్దాపురం అంగన్వాడి టీచర్ పి సునీత, ఆశా వర్కర్ నీలం నీరజ, ఆయా సిహెచ్ దేవేంద్రమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన వార్డు సభ్యుడు

బిఆర్ఎస్ పార్టీ సాయం చేయాలని విజ్ఞప్తి చేసిన కుటుంబ సభ్యులు

ఏటూరు, నాగారం ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహాయార్థం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యకర్తల అత్యవసర నిమిత్తం కోసం పది కోట్ల రూపాయలను ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసినది. కాగా ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండలం రోహిర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, 1,వ వార్డు సభ్యులు బండ రవి యాదవ్ 25 వ తారీఖున గుండెపోటుతో మరణించగా అతని కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించిన కార్యకర్తల సహాయం అందించాలని మండల కేంద్రానికి చెందిన కొందరు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా స్థానిక మండల కేంద్రానికి చెందిన కొంతమంది బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు విచ్చేసి అతని భౌతిక గాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి రవి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, కెసిఆర్ ఇటీవల కార్యకర్తల కోసం విడుదల చేసిన రూపాయల నుండి వార్డ్ మెంబర్ అయిన బిఆర్ఎస్ కార్యకర్త రవి యాదవ్ కు అందేలా కృషి చేస్తామని మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మీర్ పేట్ లో కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రచారం

మౌలాలి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి కాలనీ చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలవేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు దోహద పడతాయని పేర్కొన్నారు. తాము చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు.

తుక్కుగూడలో భారత్ పిట్రోల్ బంక్ ను శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ, మహేశ్వరం మండల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-పహాడీషరీఫ్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):

బిఆర్ఎస్ పాలనలో నే ముదిరాజుల సంక్షేమం సాధ్యం

ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

తూప్రాన్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేతుల్లోనే ముదిరాజుల భవిష్యత్తు పదిలంగా ఉంటుందని, వెంకటరామిరెడ్డి మద్దతుగా గ్రామాల్లో ముదిరాజులు ఏకగ్రీవ తీర్మానాలు చేద్దామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలోని ముదిరాజులు వెంకట రామిరెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, విడిపోతే నష్టపోతామని గోస పడతామని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలో చేపలు పట్టే హక్కులు కల్పించడంతో పాటు ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోకాపేటలో విలువైన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్లు కేటాయించిన ఘనత కేసిఆర్ కు దక్కిందని అన్నారు. గతంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకొని అనంతరం పట్టించుకోకపోగా అందుకు భిన్నంగా కేసీఆర్ సాహసోపేత నిర్ణయాలతో అట్టడుగున నిలిచిన ముదిరాజుల అభ్యున్నతికి పెద్దపీట వేసి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని గోస పడకుండా కెసిఆర్‌కు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి అండగా నిలిచే మంచి నిర్ణయం తీసుకుందామని సూచించారు. అయితే గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆరు లక్షల మత్స్య కార్మిక సభ్యత్వాలు ఇవ్వగా సబ్సిడీపై టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ అందించి సమాజంలో ముదిరాజులు గౌరవ ప్రదంగా బ్రతికేందుకు చొరవ చూపినట్లు వివరించారు. కులాల పేరిట చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బీజేపీ అభ్యర్థికి తగిన బుద్ధి చెప్పే విధంగా ముదిరాజులు ఐక్యంగా ఉంటూ అన్ని రకాలుగా ఆదుకున్న కేసీఆర్ కు అండగా ఉందామని, తద్వారా సంపూర్ణ న్యాయం దక్కుతుందని వివరించారు. ఈ సమావేశంలో కొట్టాల యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ కంకణాల పాండు ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర విఠల్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్, మల్కాపూర్ జిన్నా రాజు ముదిరాజ్, నర్సంపల్లి చింతల శేఖర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

ఎల్ఐసి బ్రాంచ్ ను సందర్శించిన సంధ్యారాణి

రాజమండ్రి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రాజమండ్రి ఎల్ఐసి డివిజన్ లో సీనియర్ డివిజన్ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కే సంధ్యారాణి శుక్రవారం గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ ని సందర్శించారు. బ్రాంచ్ మేనేజర్ కే.విద్యాసాగర్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు శాలువాతో, పూలమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్.డి.ఎం.సంధ్యారాణి మాట్లాడుతూ బ్రాంచ్ పరిధిలో ఉన్న విస్తరణాధికారులు మరియు ఏజెంట్లతో సమావేశం నిర్వహించి గోకవరం బ్రాంచ్ పరిధిలో ఉన్న ఎనిమిది మండలాల్లో ఉన్న ప్రజలకు ఎల్ఐసి ద్వారా భీమా సౌకర్యం కల్పించాలని,పాలసీదారులకు మన సంస్థ ద్వారా పూర్తి సేవలు అందించాలని,రాబోయే కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పాలసీదారులకు విస్తృతమైన సేవలు అందిస్తామని తెలియజేశారు. బ్రాంచ్ అన్ని టార్గెట్స్ పూర్తిచేసుకుని డివిజన్లోనే నెంబర్ వన్ స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ,సేల్స్ మేనేజర్ శ్రీనివాస్,బ్రాంచ్ మేనేజర్ కే.విద్యాసాగర్, ఏలేశ్వరం బ్రాంచ్ మేనేజర్ సుబ్బారెడ్డి, ఏబీయమ్ లు ఏ ప్రసన్నకుమార్, కృష్ణ ప్రసాద్,బ్రాంచ్ పరిధిలో ఉన్న విస్తరణాధి కారులు బి సుదీర్ ప్రసాద్, దుర్గయ్య, రంగనాథ్, చంద్రమౌళి, డివివి రమణ,సత్య వరప్రసాద్, చరణ్,ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ తరపున యూనియన్ సెక్రటరీ నాగారపు నాగరాజు,ట్రెజరర్ వెంకన్న దొర,చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా,రాయవరపు శ్రీనివాసరావు,టి సుబ్రహ్మణ్యం, బి.గన్ని రాజు,కే విష్ణుమూర్తి,మెప్పెల్లి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈత సరదా.. కాకూడదు కడుపు కోత..!

పిల్లలను ఒంటరిగా బయటకి పంపకండి

గంభీరావుపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): వేసవి ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే బడులు సైతం ముగిసాయి.వేడిమి నుంచి ఉపశమనం కోసం పిల్లలు ఈత కొట్టేందుకు మొగ్గుచూపుతుంటారు. ఈ సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. గతంలో ఏటా వేసవిలో ఈత కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. కన్నవారికి కడుపుకోతను మిగుల్చుతున్నాయి ప్రాణం తీసే సరదా. సెలవు రోజులతో పాటు మధ్యాహ్న సమయంలో పిల్లలు సమీపంలోని వ్యవసాయ బావులు, చెరువులు, కాలువల్లో సరదాగా ఈతకు వెళుతుంటారు. నీళ్లను చూడగానే ఉత్సాహంతో అందులోకి దిగుతుంటారు. తీరా దిగాక లోతు ఎక్కువగా ఉండి ఊపిరాడక మృతి చెందుతున్నారు. ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు అప్ర మత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లలు ఈతకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పెద్దలు(ఈత వచ్చిన వారు) వెంట ఉండాలి. కోచ్‌ల సమక్షంలోనే నేర్చుకోవడం శ్రేయస్కరం. లేదంటే ఈతలో ప్రావీణ్యం ఉన్న వ్యక్తి పర్యవేక్షణలో గాలి నింపిన ట్యూబ్ సాయంతో నేర్చుకోవచ్చు. తోటి పిల్లలు తుంటరి చేష్టలతో ఈతరాని వారిని బావులు, చెరువులు, కాలువల్లోని నీళ్లలోకి తోస్తుంటారు. అలాగే ఒడ్డు, అడుగుబాగం పాకురు (పాచి) పట్టి ఉండటం వల్ల ప్రమాదవశాత్తు జారే అవకాశం ఉంటుంది. సాధ్యమైనంత వరకు పిల్లలను ఇలాంటి చోటుకు ఒంటరిగా పంపకపోవడం మంచిది. ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులతో పాటు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి.

పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రస్తుతం బడులకు సెలవులు రావడంతో విద్యార్థులు సంతోషంగా గడపాలని కోరుకుంటారు. కొందరు స్నేహితులతో కలిసి ఆటపాటలు ఆడుతూ గడుపుతుంటే మరికొందరు చెరువులోకి వెళ్లి ఈత కొడుతూ ఎంజాయ్ చేయాలని చూస్తారు. పిల్లలు చెరువులోకి వెళ్ళేటప్పుడు ప్రమాదాలను ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. ఈతరాని పిల్లలు చెరువులు కుంటల్లోకి వెళ్ళేటప్పుడు లైఫ్ జాకెట్లు రబ్బర్ ట్యూబును ధరించడంతోపాటు ఈతలో అనుభవం ఉన్న వారి వెంట పంపడం శ్రేయస్కరం. పిల్లలను ఒంటరిగా ఈతకు పంపకపోవడం మంచిది. ఈత సరదా తల్లిదండ్రులకు కడుపుకోత కాకూడదు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. గంభీరావుపేట ఎస్సై బి.రామ్మోహన్.

శిశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డా.టి.ఉషారాణి

హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): అధిక ఎండలు కొనసాగుతున్న తరుణంలో చిన్నపిల్లల తల్లిదండ్రులు నవజాత శిశువుల, చిన్నారుల ఆరోగ్యం విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్.టి.ఉషారాణి తల్లిదండ్రులకు సూచించారు. అధిక ఉష్ణోగ్రతల వలన నవజాత శిశువుల శరీరంలో వేడిమి అధికం కావడం మూలాన శరీరంలో ఉన్న నీటి శాతం తగ్గి డిహైడ్రేషన్ కు గురి కావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.టి.ఉషారాణి మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉంది కావున ప్రజలు ఎండల బారిన పడకుండా ఉంటూ, నవజాత శిశువుల, చిన్నారుల ఆరోగ్యం విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. మనం నివాసం ఉండే గదులలో 27 శాతం ఉష్ణోగ్రత మించకుండా చూసుకోవడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. నవజాత శిశువులకు, చిన్నారులకు చల్లటి ప్రదేశంలో ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇంటి గదులలో గాలి ధారాళంగా ప్రవేశించేటట్లు చూసుకోవాలని వెల్లడించారు. చిన్నారులు, పెద్దలు చల్లటి వాతావరణం లో ఉండడం అలవర్చుకోవడమే ఉత్తమమని సూచించారు. చిన్నారులు, పెద్దలు చలువ నిచ్చే పలుచని కాటన్ దుస్తులు ధరించే విధంగా కృషి చేయాలన్నారు. నవజాత శిశువులు ఏడ్చినప్పుడల్లా తల్లిపాలు తప్పనిసరి పట్టించాలని, తల్లిపాల ఆవశ్యకతను స్పష్టంగా వివరించారు. తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఉంటుందని గుర్తు చేశారు. చిన్నారులు, పెద్దలు తరచూ ద్రవ పదార్థాలు తాగుతూ ఉండాలని పేర్కొన్నారు. కొబ్బరి నీరు, మజ్జిగ నిమ్మరసం పండ్ల రసాలు, అవసరం అయినప్పుడు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ తో కలిపిన నీళ్లు త్రాగడం ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని వెల్లడించారు. బజారులో లభించే శీతల పానీయాలకు దూరంగా ఉండటమే మంచిదని హితబోధ చేశారు. కూల్ డ్రింక్స్ త్రాగడం వలన డీహైడ్రేషన్ కు గురి కావడం జరుగుతుందని సూచించారు. ఎండాకాలంలో శరీరం వేడిగా ఉండి, వాంతులు అవుతుండడం, నీరసం, వికారం, తలనొప్పి, అనిపిస్తుంటే వడదెబ్బ లక్షణాలు అనుకోవాలన్నారు. ప్రాథమిక ఇంటి వైద్యంలో భాగంగా తడి బట్టతో తరచూ శరీరాన్ని తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారికి చల్లటి ప్రదేశంలో గాలి తగిలే విధంగా చూడడం చేయాలని తెలిపారు. కొద్ది శాతం ఆరోగ్యం కుదుటపడ్డాక డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సలహాల ప్రకారం వైద్య సేవలు పొందడం విస్మరించకూడదని గుర్తు చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి పాటించాలని కోరారు. డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్య నియమావళి పాటించి, చిన్నారులు, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

ఉప్పల్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ సంబంధించిన ఎం .జగదీశ్వర్ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకుడు మల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తెలియ జేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా 85 వేల రూపాయలు మంజూరు చేయించి, శుక్రవారం ఎల్ వో సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆలస్యం చేయకుండా చెక్కులను అందజేస్తూ ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందేందుకు తన వద్దకు వచ్చే వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

డ్రైవర్స్ కాలనీలో గడప గడపకు వైసీపీ

గోకవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న తోట నరసింహని ఎమ్మెల్యే చేసుకోవడం మనఅందరి లక్ష్యం అన్నారు. ప్రచార%శీ% కార్యక్రమంలో తోట శ్రీనిధి ప్రతి ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని తోట నరసింహం మా మామయ్య ని ఎమ్మెల్యేగా గెలిపించాలనికోరారు. కాలనీ వాసులు మాట్లాడుతూ అత్యున్నతమైన మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రతి ఇంటింటా ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఇచ్చే ప్రతి పథకం కూడా మాకు వస్తుంది మళ్లీ జగన్మోహన్ రెడ్డి కిఓటు వేసి మరొకసారి ముఖ్యమంత్రి చేసుకుంటాం, తోట నరసింహని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి చిన్న బాబు వరసాల ప్రసాద్ సుంకర రమణ దాసరి రమేష్ సుంకర వీరబాబు, కర్రీ సూరా రెడ్డి, బద్దిరెడ్డి రెడ్డయ్య, బిజ్జి రాజు నరాల శెట్టి నరసయ్య అక్షంతల రాజా కొత్తపల్లి శ్రీను అచ్చుతాపురం సర్పంచ్ మందపాటి సతీష్ కుమార్ బత్తుల నానాజీ తాటికొండ సురేష్, వీర్ల వెంకటేష్ రాయి జోగారావు బొడ్డపాటి వీరచంద్రం, అంబటి ప్రసన్న ఉనుకూరి యేసురత్నం బడిత బోయిన చిన్న ఆకాశ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ స్కూల్లో ఘనంగా గ్యాడ్యుయేషన్ డే

వలిగొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): వలిగొండ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ-2, 6 కేంద్రాల్లో ఈసీసీ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గొద ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటతో ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలని తల్లులకు బాలింతలకు సూచించారు. వలిగొండ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ- 2 మరియు 6 కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో అసెస్మెంట్ కార్డు ఇవ్వడం జరిగింది. అంగన్‌వాడీ స్కూల్ లను సద్వినియోగం చేసుకోవాలని టీచర్లు జి.బాలవిజయ, సిహెచ్ సబిత సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు,బాలింతలుచిన్నారులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు చేయూత

ముస్తాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోతుగల్ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బోయ గాలయ్య పాక మమత కుటుంబ సభ్యులకు బిజెపి గ్రామ శాఖ తరపున రెండు కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం వితరణ చేశారు.పాక మమత భర్త గతంలో మృతిచెందగా ఇప్పుడు మమత మృతి చెందడంతో కూతురు సౌమ్య తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మిగిలింది తొమ్మిదో తరగతి చదువుతున్న సౌమ్యకు బిజెపి పార్టీ తరఫున భవిష్యత్తులో చదువుకు అలాగే ఇతర ఖర్చులకు సహకరిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోతుగల్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ లో రాణిస్తున్న రమేష్

హాంగ్ కాంగ్ లో ఏషియన్ సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు వెళ్తున్న తనకు సాయం చేయాలని విజ్ఞప్తి

బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): మే నెల 6వ తేదీ నుండి 11 వరకు హాంగ్ కాంగ్ లో నిర్వహిస్తున్న ఏషియన్ సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు వెళ్లడానికి తనకు ఆర్థిక సహాయాన్ని అందించాలని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు జీడికాపల్లి రమేష్ దాతలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓల్డ్ రామంతపూర్‌కి చెందిన తన తల్లిదండ్రులు కుండలు అమ్మి తనను పోషించారని తెలిపారు. చిన్ననాటి నుండి తనకు పవర్ లిఫ్టింగ్ అంటే ఎంతో ఇష్టమని,దీంతో గత 13 సంవత్సరాలుగా పవర్ లిఫ్టింగ్ లో శిక్షణ తీసుకున్నానని తెలిపాడు. జిమ్ లో పార్ట్ టైం కోచ్ గా పనిచేస్తూ తన తిండి (డైట్) కాస్ట్యూమ్స్ కి సంబంధించి డబ్బులను సమకూర్చుకున్నానని తెలిపాడు. పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో తాను ప్రతిభ కనబరిచి, 9సార్లు జూనియర్ నేషనల్స్, జూనియర్ స్టేట్ రిప్రజెంట్, సీనియర్ నేషనల్, తొమ్మిది సార్లు రిప్రెషన్ గా రాణించానన్నారు. 2022లో టర్కీలో జరిగిన ఏషియన్ చాంపియన్ షిప్ తాను పాల్గొని బ్రాంజ్ మెడల్ అండ్ సిల్వర్ మెడల్ అండ్ ఓవరాల్ గా బ్రోంజ్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఇటీవల మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగిన ఏషియా ట్రాల్స్ కాంపిటీషన్ లో ఫెడరేషన్ ఛాంపియన్ షిప్ లో సిల్వర్ మోడల్ సాధించడంతో ఇండియాకి ప్రాతినిధ్యం వహించి అవకాశం వచ్చిందని తెలిపాడు. ఆంధ్ర లో జరిగిన సౌత్ ఇండియా

సీనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం, బెస్ట్ లిఫ్టర్ గా తెలంగాణ స్ట్రాంగ్ మెన్ టైటిల్స్ నాలుగు సార్లు నాలుగు సంవత్సరాలుగా కంటిన్యూగా తీసుకున్నానని ఆయన వెల్లడించారు. మే 6 నుండి మే 11 వరకు హాంగ్ కాంగ్ లో జరిగే ఏషియన్ సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు వెళ్లేందుకు తన వద్ద డబ్బులు లేవని, దాతలు తనను ఆదుకోవాలని ఆయన కోరారు. అందరి ఆశీస్సులతో దాతల సహకారంతో తాను బంగారు పతకాన్ని సాధించి భారతదేశానికి పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని జీడికాపల్లి రమేష్ తెలిపారు.

ఉద్యమ నాయకుడు జహంగీర్ ను గెలిపించండి

భువనగిరి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ప్రజా ఉద్యమ నాయకుడు ఎండి జహంగీర్ ను భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కోరారు. శుక్రవారం సుంకిశాల గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారంలో భాగంగా వ్యవసాయ మార్కెట్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని ఎంపీగా గెలిస్తే నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటారని అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని రైతులకు గిట్టుబాటు ధర వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనిని కల్పించే విధంగా పోరాటాల నిర్వహిస్తారని అందుకే ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలతో ఏమాత్రం సంబంధంలేని అనేకమంది వివిధ రాజకీయ పార్టీల పేరుతో ఈ ఎన్నికల్లో ముందుకు వస్తున్నారని వారు ఏనాడు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పనిచేసిన పరిస్థితులు లేవని కేవలం వాళ్ల ఆస్తులను కాపాడుకోవడం వాటిని మరింత పెంచుకోవడం కోసం ఈ ఎన్నికల్లో ముందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పి ఓడించాలని సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మొగిలి పాక బొందయ్య పోలేపల్లి వెంకయ్య,పోచమ్మ అలివేలు, రేణుక,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు అధ్వాన్నం.. ప్రయాణం నరకం

మరమత్తులకు నోచుకోని వైనం

ఎటపాక, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తెలంగాణ ఆంధ్ర సరిహద్దులోని కన్నాయిగూడెం ఎటపాక మధ్య రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దీనికి తోడు రోడ్లు ఎత్తుపలాలుగా మారిన రోడ్లలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారి అభివృద్ధి ఎక్కడ జరగలేదని తెలుస్తుంది. ఎన్నో ఏళ్ల క్రితం ఆధునికరించిన రోడ్లు ఎక్కడికక్కడ దిగుబడిపోవడంతో వాహన చోదకులు చుక్కల చూస్తున్నారు. ఈ రోడ్లమీద ప్రయాణం సాగించాలంటే ప్రయాణికుల కష్టాలు అన్ని ఇన్ని కావు. ఈ ప్రభుత్వంలో ఇంత దరిద్రంగా రహదారులు ఉన్నా అధికారులు, పాలకులు ఇన్ని రోజులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటీవల కాలంలో గత ఐదు రోజుల క్రితం తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం టు దుమ్ముగూడెం పార్టీ కార్యక్రమాల నిమిత్తం వాహనాల్లో ప్రయాణిస్తుంటే రహదారుల గుంతలు చూసి గుండె చెదిరిపోయింది. ఆ మంత్రి ఆంధ్ర ఆర్‌అండ్ బి అధికారికి ఫోన్ చేసి ఈ రోడ్లు మీరు పోస్తారా లేని పక్షంలో తెలంగాణ ప్రత్యేక నిధులనుంచి ఈ రోడ్లు మరమ్మత్తులు చేపించాలా అని అన్నారు. మంత్రి ఫోన్ కాల్ పై స్పందించిన ఆర్‌అండ్ బి అధికారి త్వరలో మరమ్మత్తులు చేపడతామని తెలియజేశారు. కానీ ఆ మరమ్మత్తులు ఇప్పట్లో జరిగేటట్లు

లేదని తెలుస్తుంది. చర్ల టు భద్రాచలం ప్రాధాన్యత కలిగిన ఈ రోడ్లను పాలకులు గాని అధికారులు కానీ పట్టించుకోకపోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహానికి గురై వుతున్నారు. ఇది ఇలా ఉంటే చర్ల నుంచి అధిక లోడుతో ఇసుక లారీలు తిరగడంతో ఇంకాస్త రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పవచ్చు. దీనికి తోడు వర్షాకాలం వస్తే ముల్గే నక్కపై తాటికాయ పడ్డ చందాగా వర్షపు నీటితో గుంతలను గుర్తించలేక ప్రమాదాలకు గురైయ్యే అవకాశం ఎంతైనా ఉంది.

పట్టుదలతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

ఘట్ కేసర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని అవుషాపూర్ లోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ రెండు సంవత్సరాలు కష్టపడి చదివినప్పుడే పై చదువులకు పునాది గట్టిగా ఏర్పాడుతుందన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో చదువాలని, ముఖ్యంగా సమయపాలన పాటించాలని గుర్తు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీటీసీ గ్రూప్ లో వీ. అక్షయ్, అరున్. జీషాన్, గురుచరణ్, వంశీలు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో రెండవస్థానంలో నిలిచారని, బైపీసీ గ్రూప్ లో ఝాన్సీ 440మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకర్ గా నిలిచినట్లు తెలిపారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ పరీక్ష

ఫలితాల్లో జోగేశ్వర్ 990/1000, బైపీసీలో సీహెచ్. నిఖిల్ 990/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. అనంతరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నరేందర్రెడ్డి బొకేలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సంజీవని ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

ధర్మపురి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె.ప్రశాంత్, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ కె.రాజా మౌనిక నూతన సంజీవని హాస్పిటల్ అత్యాధునిక టెక్నాలజీ తో ఏర్పాటు చేశారు.హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ఎండి ఆఫీజ్ ఎమ్మెల్యే వివేక్ కు పూలబోకే అందించి ఆహ్వానించారు. సంజీవని

హాస్పిటల్ ను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రిబ్బన్ కట్ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.కార్పొరేట్ హాస్పిటల్ స్థాయిలో పెట్టిన డాక్టర్లు, యాజమాన్యానికి ఎమ్మెల్యే వివేక్ శుభాకాంక్షలు తెలియజేశారు.ధర్మారం మండలం వివిధ గ్రామాల రోగులకు అందుబాటులో ఉంటూ అత్యున్నతమైన సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా సంజీవని హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు అత్యదునిక సదుపాయాలతో కూడిన సదుపాయాలు ఉన్నాయని డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాదే సూర్యనారాయణ, మాజీ విఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్, ఒరెమ్ చిరంజీవి, దేవి లావణ్య,బెక్కం హరికృష్ణ, కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి గ్రామస్తుల అండ

అడ్డగూడూరు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పేదింటి యువతి వివాహానికి స్థానికులంతా బాసటగా నిలిచారు. లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన సమత తల్లిదండ్రులు దామెర్ల లక్ష్మయ్య సైదమ్మ అనారోగ్యంతో ఇద్దరు మరణించారు. వారి కుమర్తె వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షులు అక్కెనపెల్లి నర్సయ్య గ్రామ వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ చేయగ స్పందించిన గ్రామస్తులు సుమారు లక్షా ఎనబైవేలు అందజేశారు. అట్టి డబ్బులతో అమ్మాయికి రెండు తులాల పుస్తెలతాడు, అరతులం చెవులకమ్మలు గురువారం అమ్మాయి ప్రతానానికి అక్కెనపెల్లి నర్సయ్య ఆద్వర్యంలో అందజేశారు. అదేవిధంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 20 వేలు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు 10 వేలు, లక్ష్మీదేవి కాల్వ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ 10 వేలు, మాజీ ఉప సర్పంచ్ గంగరాజు గ్రామస్తులు వల్లంభట్ల రవీందర్ రావు, ఉప సర్పంచ్ కన్నెబోయిన గంగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని లక్ష్మయ్య, దామెర్ల పిచ్చయ్య, దామెర్ల వీరయ్య, అక్కని పెల్లి నరసయ్య, కంబాల వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వధించిన నేతలు

దేవరుప్పుల, ఎప్రిల్ 26 (నిఘా న్యూస్): దేవరుప్పుల గ్రామానికి చెందిన పసుల రవి-కోమలత ద్వితీయ పుత్రిక శివానితో బొందుగుల రమేష్-నర్సమ్మ దంపతుల ఏకైక కుమారుడు నవీన్ తో దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్ వివాహం జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట నర్రా సోమసుందర్, పసుల రాజు, మండల నాయకులు తోటకురి రమేష్, ఆకుల సంతోష్, పత్తేపురపు శేఖర్, చింత నిఖిల్, కార్తీక్, సిద్దు, పవన్, అజయ్,అభి తదితరులున్నారు.

ధ్వజస్తంభం పున:ప్రతిష్టలో పాల్గొన్న ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఎప్రిల్ 26 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండల కేంద్రంలోని ఉప్పుల మల్లన జాతరను పురస్కరించుకుని శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ పున:ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఏల సోమసుందర్, ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ,గజస్తంభ బహుకరణ మునగాల ఉమేశ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఎప్రిల్ 26 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండలం, పెద్దమడూరు గ్రామ పర్రేల తండా గ్రామానికి చెందిన బానోత్ అచ్చమ్మ-నరసింహ దంపతుల కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రా%శీ%రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్లా ఉమేష్, యువజన నాయకుడు వంగ అర్జున్ మండల పార్టీ యుత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, నాయకులు పానుగంటి కృష్ణ, రోశాలు బానోత్ కిరణ్, దేవా రవి లింగం తదితరులున్నారు.

అగ్ని ప్రమాదంలో వరి కుప్పలు దగ్ధం

పోలవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పోలవరం మండలం ప్రగడ పల్లి రెవెన్యూ గ్రామానికి సంబంధించి వరి సాగు చేసిన ఇద్దరు రైతుల రెండు వరి కుప్పలు, మూడున్నర ఎకరాలు పూర్తిగా,నలభై ఎకరాల మొక్కజొన్న పాక్షికంగా దగ్ధం అయినట్లు పోలవరం మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు తెలిపారు.మొక్కజొన్న చెప్ప అంటించడం వల్ల ప్రమాదం జరిగినట్లు,పూర్తి వివరాలు అందిన వెంటనే నష్టపరిహారంపై అధికారులకు నివేదిక అందజేస్తామని ఏఒ రాంబాబు తెలిపారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అలివేలు

అడ్డగూడూరు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో శ్రీ శ్రీనివాస స్వచ్ఛంద సంస్థ చైర్మన్ తోట అలివేలు చక్రపాణి ఆధ్వర్యంలో వారి తల్లి తండ్రులు పాశం యాదగిరి అంజమ్మ కుట్టుమిషన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఉపాధి కోసం కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభించామని తద్వారా మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందని వారే స్వశక్తితో ఎదిగే అవకాశం ఉందని, కావున మహిళలంతా కుట్టు మిషన్ నేర్చుకొని ఉపాధి అవకాశాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

మల్లేపల్లిలో దేవతా విగ్రహాల ప్రతిష్ట

వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగలేటి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

కూసుమంచి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు.అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుకకు హాజరై అమ్మవారికి పూజలు చేసి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరీ గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి రామ్మూర్తి నాయక్, హఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు,శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య,సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన జంటలు ఆశీర్వదించిన నేతలు

మధిర, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): మండల పరిధిలోని శఖునవీడు గ్రామంలో శుక్రవారం జరిగిన కోట రత్నకావ్య గోపీచంద్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మధిర బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు,బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,బిజెపి పట్టణ కార్యదర్శి పాపట్ల రమేష్,కృష్ణ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

స్వతంత్ర అభ్యర్థి మోడియం ఇంటింటి ప్రచారం

పోలవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పోలవరం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్య చంద్ర రావుకి మద్దతుగా ఇటికలకోట పంచాయతీ మాజీ సర్పంచ్ తెల్లం సూర్య చంద్ర రావు (రాగి)ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం,భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.శుక్రవారం మండలంలో ఇటికలకోట పంచాయతీ,ఎన్ టి ఆర్ కాలనీ,దేవర గొంది,కొత్తతోటగొంది గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్యచంద్రరావుని గెలిపించాలని కోరుతూ యువకులు ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఇటికలకోట మాజీ సర్పంచ్ రాగి మాట్లాడుతూ యువకుడు, ఉత్సావంతుడు, విద్యావంతుడు, ప్రజా సేవకుడైన స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్యచంద్రరావుని బలపరచాలనికోరుతూఇంటింటికీతిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి: కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్,పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే తో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ లో అసెంబ్లీ సెగ్మెంట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్

మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 290 పోలింగ్ కేంద్రాలకు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 268 పోలింగ్ కేంద్రాలకు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 216 పోలింగ్ కేంద్రాలకు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి,శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

కోరుకొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ఎన్నికల పరిశీలకులు కమల్ కాంత్ సరోఛ్ శుక్రవారం నన్నయ్య యూనివర్శిటీ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లి నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసినా తదుపరి మే 13 వ తేదీ రాత్రికి నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఆయా నిర్దేశిత స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం జరుగు తుందనీ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయా నియోజక వర్గాల నుంచి వొచ్చే బ్యాలెట్ యూనిట్స్ స్ట్రాంగ్ రూమ్ లకీ చేరే రూట్ మ్యాప్ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్ నందు ఉదయం 9 నుంచి 10 వరకు మే 12 వ తేదీ వరకు రాజకీయ పార్టీలకు, ప్రజలకి అందుబాటులో ఉంటామని ఆయన తెలియచేశారు. ఎన్నికలకి సంబంధించిన ఎటువంటి ఫిర్యాదు లనైనా నేరుగా అందచెయ్యా వచ్చునని, ఫోన్ నంబర్ 8977935106 ను ఫోను ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఆయన తెలియ చేశారు.

రాగిడిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

బిఆర్ఎస్ నాయకుడు ఆలేటి మహిపాల్ రెడ్డి



కీసర, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్): మల్కాజిగిరి పార్లమెంట్ ఎం పి స్థానానికి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని బిఆర్ఎస్ నాయకుడు ఆలేటి మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో బీజేపీ ప్రభుత్వం పేద వారికి అన్యాయం చేసి ఆదాని, అంబాని వంటి కోటీశ్వర్లకు లక్షల కోట్లు కట్టబెట్టిందని ఎద్దేవా చేశారు. కానీ పేదలకు, నిరుద్యోగులకు చేసింది ఏంలేదని అన్నారు. కేవలం హామీలతోనే కాలం వెళ్లదీస్తూ ధనికుల కోసం పనిచేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా, అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఖాయమైన ఈటల గెలుపు

కార్పొరేటర్ చేతన, అధ్యక్షులు హరీష్

హబ్సిగూడ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు తధ్యమని హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం హబ్సిగూడ డివిజన్ లోని గణేష్ నగర్ లో అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉన్న మహానేత అని సమస్యల పరిష్కారంలో ముందు ఉంటాడని పేర్కొన్నారు. తాము చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందని మోడీనిమరోసారిప్రధానమంత్రి చేయడానికి ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముస్తాబాద్. ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన అబ్రమేని సాయిలు తన ద్విచక్ర వాహనంపై వ్యవసాయ పొలం వద్దకు వెళ్తుండగా మార్గ మధ్యన హనుమాన్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సిద్దిపేట నుండి వస్తున్న కారు మండలంలోని అవునూరు గ్రామానికి చెందిన కుంబాల విజయ్ భాస్కర్ కు చెందిన టిఎస్ 02ఈవై 1815 గల తన కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి సాయిలు స్కూటర్ ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మెరుగైన చికిత్స కోసం సిద్దిపేటలోని లోహిత్ సాయి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చనిపోయాడని మృతుని కూతురు అర్చన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని పోలీసులు తెలిపారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

మేడిపల్లి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్, 10 వ డివిజన్, ఒకటవ డివిజన్, ఏవీ ఇన్ఫ్రాప్రైడ్ లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునీత రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బచ్చ రాజు, జంగాచారి, మణిరాం నాయక్, సత్యనారాయణ, కవిడె కుమార్, కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

పోలవరం అభివృద్ధికి కృషి..

తెలుగుదేశం రెబల్ అభ్యర్థి మొడియం సూర్య చంద్రరావు

పోలవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే పోల వరం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తతా నని పోలవరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థి మొడ లైంది మొడియం సూర్య చంద్ర రావు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామి నేషన్ వేసిన తర్వాత కుటుంబ సభ్యులతో కలసి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మొడియం సూర్య చంద్రరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భా వం నుండి తమ కుటుంబం పార్టీకి విశేష సేవలు అందించామని తెలిపారు. తన తండ్రి సర్పంచి గా,తన తాత తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పని చేశారని తెలిపారు. నియోజక వర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ,పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన తమను పార్టీ విస్తరిం చిందని, నాలుగు దఫాలుగా టికెట్ ఇవ్వకుండా మొండి చేయి చూపిందని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చెప్పారు. తనను గెలిపిస్తే నియోజక వర్గంలో ప్రధాన సమస్య లను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజక వర్గంలో రహ దారులు అధ్వానంగా ఉన్నాయని,నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిగా

చెల్లించలేదని,ప్రాజెక్టు నిర్వాసితులకు హుటాహుటిన తరలించారని వారికి ఏ మౌలిక సదుపాయాలు,సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు. తనను గెలి పిస్తే నియోజక వర్గంలో ఏడు మండలాల్లో విద్యా,వైద్య సౌకర్యాల కోసం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరగా తిన పూర్తి పూర్తి చేసేందుకు, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఇంటింట ప్రచారంలో ప్రజల స్పందన బాగుందని, తను తప్పనిసరిగా విజయం సాధిస్తానని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఆయన వెంట పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ వర్తక సంఘం ప్రచార కార్యదర్శి ఎస్ ఎస్ శేఖర్ సింగ్ ను కలిసి మద్దతు ఇనివ్వాల్సిందిగా కోరిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ పరమేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తెల్కల మోహన్ రెడ్డి బజార్ జగన్ గౌడ్, సల్ల ప్రభాకర్ రెడ్డి రామకృష్ణ, వ్యాపార వేత్త సుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

-హైదరాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్):

అభివృద్ధి చేశాను ఆశీర్వదించండి

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నల్లకుంట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తాను సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటి వరకు అంకితభావంతో పని చేశానని, కేంద్ర ప్రభుత్వ నిధులతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానని కేంద్ర మంత్రి, బీజేపీ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి అన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నల్లకుంట శివం రోడ్ లో సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్లు వై. అమృత, కన్నె ఉమా రమేష్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు ఇ.అజయ్ కుమార్, పవన్ రెడ్డి,రవీందర్ గౌడ్, కె.బి. నర్సింగ్ రావుతో కలిసి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశానికి సేవచేసే అవకాశం సికింద్రాబాద్ ప్రజలు తనకు కల్పించారన్నారు. గత తొమ్మిదేండ్లలో రూ.10 లక్షల కోట్లను కేంద్రం తెలంగాణలో ఖర్చు చేసిందని చెప్పారు. అభివృద్ధిలో రాష్ట్రం గేమ్ ఛేంజర్

గా మారబోతున్నదని, రీజినల్ రింగ్ రోడ్డు మంజూరు కోసం కృషి చేశానని చెప్పారు. నాడు అంబర్ పేట ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నేటి కేంద్ర మంత్రి వరకు దేశానికి సేవ చేస్తూనే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ ఫలితాలను సాధించబోతున్నదని వివరించారు.

ఏఐటీయుసి ఆధ్వర్యంలో మేడే పోస్టర్ విడుదల

అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో 138వ మేడే గోడ పోస్టర్లను శుక్రవారం అర్ ఎన్ ఆర్ కాలనీ-2 సిపిఐ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వమే ఏఐటియుసి ఆవిర్భవించిందని ఆనాడు బాల గంగాధర్ తిలక్, జవహర్లాల్ నెహ్రూ అతిరథ మహారథులతో ఏఐటీయూసీ సంఘం ప్రారంభమైందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎందరో మహనీయులు వారి ప్రాణ త్యాగాలను చేసి కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని అన్ని రంగాలలో కార్మికుల సమస్యలను తీసుకొని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన దేశాని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని తీసుకొచ్చి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని మనమందరం ఖండించి ఇవాళ లౌకిక ప్రభుత్వాలను ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి కార్మిక వర్గం మొత్తం ఏకమై లౌకిక

పార్టీలకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ 138వ మే డే ఉత్సాహాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆమనగంటి వెంకన్న ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులు దాసరి ప్రసాద్, దవుల రాములు, ఆటో యూనియన్ నాయకుడు ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, చిలుకూరి పుల్లయ్య, ధూపం నిరంజన్, బట్టల అనసూయ,బిక్షం నాయక్,వీరన్న, వినోద్ నాయక్, శాంతయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

వలిగొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధి నుండి అరూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చిట్టీడి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన దాదాపు 200 మంది కార్యకర్తలు శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో వలిగొండలోని నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అరూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, వలిగొండ మండల జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి సమక్షంలో ఆరూరు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ శాలువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అనంతరం కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధికత మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం సత్తా చాటాలని ఆయన అన్నారు. వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా అందరూ కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో

వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ జినకల దానయ్య యాదవ్ కల్లెం బాల శంకర్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చేసుకో మజా... చూసుకో నిషా

- రాజకీయ విందులు షురూ
- గంప గుత్త ఓట్ల పై రాజకీయ పార్టీల నజర్
- లోక్ సభ ఎన్నికలవేళ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో ప్రధాన పార్టీలు
- ఖరీదైన మద్యం బిర్యానీలతో ఓటర్లకు గాలం

అంబర్‌పేట, ఏప్రిల్ 26(నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ క్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేసి, ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. ఒకపక్క ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్న బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు గంపగుత్త ఓట్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా పార్టీల అభ్యర్థులు బస్తీ, కుల సంఘాలతో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు. ముందుగా బస్తీ కుల సంఘ పెద్దల సమస్యలను, డిమాండ్లను అడిగి తెలుసుకుంటున్న అభ్యర్థులు, వారికి డబ్బులు ఆశ చూపి విందు, వినోదాలతో ఆకట్టుకునే



ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయా కుల సంఘాలకు సొంత భవనాలను నిర్మించేందుకు కూడా అభ్యర్థులు హామీలు ఇస్తున్నారు. గంపగుత్త ఓటర్లు తమ చేతిలో నుంచి జారిపోకుండా అభ్యర్థులు వారికి ప్రత్యేకంగా విందు, వినోదాలు ఏర్పాటు చేస్తున్నారు. స్థానికంగా ఉండే ప్రవేట్ ఫంక్షన్ హాల్ లను అద్దెకు తీసుకుని అక్కడ ఖరీదైన మధ్యాన్ని, బిర్యానీని సరఫరా చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. అదేవిధంగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న యూత్ ను ప్రధాన పార్టీలు ప్రత్యేక ఆఫర్ల పేరిట ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఆయా రాజకీయ పార్టీలు యువకులకు క్రికెట్ కిట్లు, ఇతర ఆట పరికరాలను సమకూర్చుతూ వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. అదేవిధంగా తమను గెలిపిస్తే మిమ్మల్ని దూరప్రాంతాలకు టూర్లకు తీసుకువెళ్తామని హామీలను సైతం రాజకీయ పార్టీలు గుప్పిస్తున్నాయి. ఏదేమైనా గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విందులు వినోదాలతో ఎంజాయ్ చేసిన ఓటర్ మహాశయులకు లోక్ సభ ఎన్నికలు మరో ఆఫర్ ను తెచ్చిపెట్టాయి.

వైభవంగా వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామ అమ్లెట్ గ్రామమైన అవుదరిపల్లిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, యాగశాల, హెూమం, గ్రామబలి తదితర కార్యక్రమాలను పురోహితులు విష్ణువర్ధనాచార్యుల సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అమీరిశెట్టి సుధాకర్, కార్యదర్శి పూదరి సంపత్, కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని క్రతువులు ముగిసాయి. ఈ కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి హరీష్, ఎంపీటీసీ వంచ మహేందర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ కోల రమేష్,ఎల్కపెల్లి దేవమ్మ లచ్చయ్య, ప్యాక్స్ డైరెక్టర్ గజ్జెల ఆనందరావు, దొబ్బల మధు, కోరే గట్టయ్య, ఎడ్మ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రత్నకర్‌రెడ్డి, ఎండీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ బరిలో

18 నామినేషన్ల తిరస్కరణ

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో 14 మంది అభ్యర్థులు ఉన్నట్లు,18 నామినేషన్లు తిరస్కరణ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు 68 సెట్లు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి.తివారి. ఐఏఎస్ సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలి%శీ%చారు. ఈ పరిశీనలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ట్రేని కలెక్టర్ మనోజ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

ఖమ్మం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పొన్నెకల్లు పరిధిలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్? తోపాటు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని బ్లాకుల గదులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎం లు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పరిశీలించారు. భద్రతా తదితర అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, యువరాజ్, ట్రైనీ ఏఎస్పీ మౌనిక, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

లారీ ఢీ కొని ఐదు గొర్రెలు మృతి

దమ్మపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): దమ్మపేట మండల పరిధిలోని మందలపల్లి గ్రామ చివరిలో మంగళవారం అతివేగంతో లారీ డికొనడంతో ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.మరోవైపు నుండి మరోవైపుకు రోడ్డు దాటించే సమయంలో సత్తుపల్లి నుండిలారీ అతివేగంగా రావడంతో ఈ ఘటన జరిగింది.లారీ అతివేగమే కారణం అని,నేను అరుస్తున్న పట్టించుకోలేదు డ్రైవర్ ఈలోపే జరగరానిఘోరంజరిగిపోయిందని,గొర్రెలనినమ్ముకొని బతుకుతున్నాను అని గొర్రెల కాపరి కన్నీరు పెట్టుకున్నారు.

పేదింటి కూతురికి పిఎన్ఆర్ పౌండేషన్ సాయం

వలిగొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామానికి చెందిన దండబోయిన బాలమల్లు యాదవ్ కి.శే.జంగమ్మ కుమార్తే మమత వివాహం ఎం ఎం ఎస్ గార్డెన్ లో జరిగినది.ఈ వివాహానికి పి ఎన్ ఆర్ పౌండేషన్ అధినేత పనుమటి నరేందర్ రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడంజరిగింది.వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పనుమటి మమతా నరేందర్ రెడ్డి చేగూరి గోపాల్ రాజమల్లు జంగయ్య, దినేష్ రెడ్డి దంతూరి స్వామి, కలుకూరి బాలనరసింహ, పాక బాలకృష్ణ, పల్లె శ్రీశైలం,మల్లేష్, అశోక్, భాస్కర్ రెడ్డి, పల్లె శేఖర్ తధితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

రఘు రాం రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపిద్దాం

అశ్వారావుపేట కాంగ్రెస్ సమావేశంలో మంత్రి పొంగులేటి

అశ్వారావుపేట, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి.. సోనియమ్మ కు కానుక అందజేద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద ఏర్పాటు చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం లో మాట్లాడారు. ఉత్కంఠ తర్వాత టికెట్ ను అధిష్టానం పరిపరి విధాల ఆలోచించి అభ్యర్థిని ఎంపిక చేసిందని తెలిపారు. అన్ని నియోజక వర్గాల్లో ముగిశాక మండల స్థాయిలో కూడా కీలక సమావేశాలు పెడతామని అన్నారు.దేశసమైక్యతకోసం,రాహుల్‌గాంధీనీప్రధాని చేసేందుకు.. తెలంగాణలోనిఅన్నిస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి కే సీ ఆర్ కు వాత పెట్టారని, లోక్ స ఎన్నికల్లో నూ అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు.రఘు రాం రెడ్డి కోసం అంతా శ్రమించాలని కోరారు. రఘురాం రెడ్డి కుటుంబానిది సేవా గుణం : తుమ్మల రామ సహాయం రఘు రాం రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి గతంలో నాలుగు సార్లు ఎం పీ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఎంతో సేవ చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు తనవంతుగా సేవ చేసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు. నేను ఔటర్ కాదు..లోకల్: రఘురాం రెడ్డి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి మాట్లాడుతూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ స్వగ్రామం అని, రాజకీయ ప్రత్యర్థులు అంటున్నట్లు ఔటర్ కాదు అని..నేను లోకల్ అని తెలిపారు. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు, సీ పీ ఎం, సీ పీ ఐ నాయకులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీ టీసీలు, ఎంపీ టీసీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





సూపర్ సిక్స్ పెరుతో గారడి చేస్తున్న చంద్రబాబు

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జక్కంపూడి

కోరుకొండ, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయమాటలను,చేసే గారడీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో నేడు లేరని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. శుక్రవారం కోరుకొండ మండలం బుచ్చింపేట మరియు గుమ్మలూరు గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడు సుభిక్షంగా ఉండాలనే ఆశయంతో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. నేడు ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతు లు సమకూర్చడంతో పాటు శాశ్వత భవనాలను కూడా నిర్మించి ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందిస్తున్నా మన్నారు. గత ప్రభుత్వాలు జన్మభూమి కమిటీల పేరుతో దోచుకుంటే నేడు జగనన్న ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన అందిస్తూ సంక్షేమాన్ని అర్హత ఉన్న వారందరికీ అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వల్లే జరిగిందని గతంలోని ఏ ప్రభుత్వం కూడా ఇంత అభివృద్ధి చేసిన దాఖలాలు ఈ నియోజకవర్గంలో లేదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలను మరోసారి మోసం చేయడానికి సూపర్ సిక్స్ పథకాలతో వస్తున్నాడని ఇలాంటి మోసగాడిని ప్రజలు నమ్మొద్దని సూచించారు. ప్రజల ఆశీర్వాదం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పుష్కలంగా ఉందని,రాజనగరం నియోజకవర్గంలో ఎగరబోయేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జండాయేన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత ప్రచారం.. నిర్వహించేలా చర్యలు తీసుకోండి

ఎన్నికల సంఘానికి "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి

బాగ్ లింగంపల్లి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల పర్వం ముగిసిన నేపథ్యంలో నాయకులు ప్రచారం పేరుతో పర్యావరణ విద్వాంసానికి పాల్పడే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో పర్యావరణ హిత ప్రచారం జరిగేలా పార్టీల కదలికలపై దృష్టి సారించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " ఎన్నికల సంఘం చీఫ్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నిన్నటివరకు జరిగిన నామినేషన్‌ల సందర్భంగా అనేకమంది జాతీయ, ప్రాంతీయ పార్టీల నేతలు వందల సంఖ్యలో మోటారు వాహనాలతో భారీ ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ ర్యాలీల కారణంగా వాహన కాలుష్యం భారీ స్థాయిలో పెరగడమే కాకుండా సామాన్య జనం అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. పర్యావరణ సమస్యలు సమాజాన్ని అతలాకుతలం చేస్తున్నా రాజకీయ పార్టీల నాయకులు ప్రకృతి విధ్వంసంలో ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదని ఆరోపించారు. రాజకీయనాయకుల తీరు సమాజాన్ని నాశనం చేసేలా ఉందని, మీ అధికారాలతో ఎన్నికల క్రతువులో జరుగుతున్న ఈ పర్యావరణ నష్టాన్ని నూరు శాతం నియంత్రించాలని వారు విజ్ఞప్తి చేశారు. మీరు (ఎన్నికల సంఘం) తీసుకునే నిర్ణయం స్ఫూర్తిదాయకంగా ఉండేలా ఈ ఎన్నికల ప్రచారంలో వాహన ర్యాలీని పూర్తిగా నిషేదించాలని వారు కోరారు. వ్యవస్థను కాపాడాల్సిన నేతలు తమ దాంబికం కోసం ప్రచార పర్వంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం, ఇంధన వినియోగం, ధ్వని కాలుష్యాన్ని పెంచేలా ఆర్కెస్ట్రా హెూరు తదితర చర్యలను నిర్మొహమాటంగా ఆపాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు కేవలం కాల్బలంతోనే ఎన్నికల ప్రచారం నిర్వహించుకొనేలా పార్టీలను ఆదేశించి ప్రకృతి - పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన పరిశీలకులు

కరీంనగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్ పక్కాగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్వేర్‌ద్వారా నిర్వహించారు.ఈప్రక్రియనుకరీంనగర్‌పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షించారు. సాఫ్ట్వేర్ పనితీరు, పోలింగ్ సిబ్బంది అలాట్మెంట్ వివరాలను టెక్నికల్ మేనేజర్ ను పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందిని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారు.. అని వివరంగాతెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సెకండ్ రాండనైజేషన్ ద్వారా అలాట్ చేశామని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీఓ లను మొత్తం 5066 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అలాట్ చేశామని చెప్పారు. వీరికి ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం త్వరలోనిర్వహిస్తామనిపేర్కొన్నారు.ఎన్నికలనుపకడ్బందీగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధ్యత యుతంగా అధికారులు విధులునిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, సీపీఓ కొమురయ్య, డీఐఓ శివరాములుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీక్షా మందిరంలో కలెక్టర్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అదనపు కలెక్టర్‌లు జే అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిము జమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని యాభై పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం ఏడు వందల అరవై మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారి ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం ఇరవై శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని రెండు వందల తొంబై పోలింగ్ కేంద్రాలకు మూడు వందల నలభై రెండు పోలింగ్ బృందాలను రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న రెండు వందల అరవై రెండు పోలింగ్ కేంద్రాలకు మూడు వందల రెండు పోలింగ్ బృందాలను మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న నూట అరవై పోలింగ్ కేంద్రాలకు నూట ఏనాభై ఎనిమిది పోలింగ్ బృందాలను ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలో ఉన్న యాభై మూడు పోలింగ్ కేంద్రాలకు అరవై రెండు మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్ బి.గంగయ్య మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ డీఈవో మాధవి ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్ ఈడియం కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బిఆర్ఎస్ పతనం ప్రారంభం

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాల, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఒక్కొక్కరుగా కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు.తాజాగా జగిత్యాల జిల్లా కొడి మ్యాల మండలం కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసి సుమారు 500 మంది శుక్రవారం గంగాధర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సత్యం వారందరికీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు విలువ లేదని,పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని నిర్లక్ష్యం చేశారన్నారు.టిఆర్ఎస్ నాయకుల ఒంటెద్దు పోకడతో కార్యకర్తలు విసిగిపోయారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కొడిమ్యాల ఎంపీపీ మేనేని స్వర్ణలత రాజా నర్సింగరావు, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముమ్మడి రామస్వామి, ఎంపిటిసి సభ్యులు చీకట్ల సింధు మహేష్, సామల లక్ష్మణ్, సుజాత వినోద్, సుజాత శోభన్, మ్యాక మరియా రవీందర్, నసీరుద్దీన్, సర్పంచులు అంబటి లత తిరుమలేష్, సామంతుల ప్రభాకర్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, పులి మనోహర్, మాజీ ఎంపిటిసి సభ్యులు బొడ్ల సతీష్, దొంతరవేణి పుష్ప దేవయ్య, సమిరిశెట్టి విమల సురేష్, వికృతి నాగరాజ్, నేరెళ్ల మహేష్, సింగిల్ విండో డైరెక్టర్స్ దుబ్బాక రాధ తదితరులు ఉన్నారు.

తాండూర్ లో కాంగ్రెస్ బైక్ ర్యాలీ

ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

తాండూరు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): తాండూరు పట్టణ కేంద్రంలోని విలేమున్ చౌరస్తాలో ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. సాయిపూర్‌లోఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం బడా బాబుల లాభాల కోసం పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ మతతత్వ పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతాయని ప్రజలకు భరోసా కల్పించారు. వచ్చే నెలలో జరిగేఎంపీఎన్నికలలోతనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సేవా దృక్పథం గల మనిషి అని తెలిపారు. ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆపదలో ఉన్నవారికి సేవలు అందించడంలో వారు ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తాండూరు నియోజకవర్గం నుండి చెయ్యి గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు.కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి స్వయంగా బైక్ నడుపుతూ తాండూరు పట్టణ ప్రధాన వీధుల మీదుగా బైక్ ర్యాలీలో పాల్గొని చూపరులకు ఆకట్టుకున్నారు.

గాయపడిన దంపతులకు గ్రామస్తుల సాయం

రామడుగు, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఏ గోలపు మల్లేశం భారతమ్మ దంపతులకు గత వారం రోజుల క్రితం గుండి గ్రామ శివారులో లారీ ఢీకొని తీవ్ర గాయాల పాలన ఘటన విధితమే. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కొమురయ్య కుటుంబానికి 12,500 నగదును శు క్రవారం అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ కడుబీద కుటుంబానికి చెందిన కొమురయ్యకు రికార్డిదే గాని డొక్కడినే పరిస్థితి ఉందని, చికిత్స నిమిత్తం ఇప్పటివరకు చాలా డబ్బులు ఖర్చు అయ్యాయని, ప్రస్తుతం వారి చేతిలో చిల్లి గవ్వ కూడా లేనందున మానవతా దృక్పథంతో దాతలు తమ స్థాయికి తగ్గట్టు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దాసరి కనకయ్య 9676256354 కు ఫోన్ పే లేదా గూగుల్ పే పంపించిన వెంటనే వారి కుటుంబానికి అందజేస్తామని విజ్ఞప్తి చేశారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని నిజం చేసి వారిని ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థ సభ్యులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దాసరి కనకయ్య, ప్రధాన కార్యదర్శి రవి శాస్త్రి, గౌరవ అధ్యక్షులు ఒద్దుల హనుమంత రెడ్డి, దాసరి మల్లేశం, మేక సాయి కుమార్, దాసరి సంపత్, తడగొండ మల్లేశం, పల్లెర్ల శేఖర్, ముదిగంటి మధు, ఏపూరి పరుశురాం గౌడ్, ఈరెల్లి శశికుమార్, దాసరి శంకర్, నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరశురాం గౌడ్, బుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ ప్రచారం

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ లో సూర్యనగర్ రాంరెడ్డి నగర్ పాపయ్య యాదవ్ నగర్ లో ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ ఎంపీ అబ్యర్థి పట్నం సునీత రెడ్డిని గెలిపించాలని కోరీన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి రాధాకృష్ణ దుర్గారావు నర్సింహా రెడ్డి పెంటయ్య వెంకటేష్ యాదవ్ లింగం వెంకటేష్ అశోక్ సుజాత హైమావతి రెడ్డి అశ్విని భవాని తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన యశస్విని రెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): పాలకుర్తి మండలం శాతాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి కూతురు అఖిల జగదీశ్వర్ యాదవ్ వివాహ మహోత్సవం దేవురుప్పల మండలం కొలుకొండ గ్రామంలోని చందన గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరుగగా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆమె వెంట బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, స్థానిక పార్టీ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మేధావులు క్రియాశీల పాత్ర పోషించాలి

మాజీ హోం మంత్రి కుందూరు జానారెడ్డి

నాగార్జునసాగర్ ఏప్రిల్ 26 (నిఘా న్యూస్) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మేధావులు మౌనం వీడి లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడాలని మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు, మాజీ హోం మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి జానారెడ్డి నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయితీ రాజ్ ఎం ఏ కరీం, కోటగిరి దైవాధీనం తో పాటూ స్వచ్ఛంద సంస్థల నాయకులు, విద్యావంతులు, అడ్వొకేట్లు,ఆర్‌టిఐ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో సుపరిపాలన కోసం యూపీఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టంతో పాటు లోక్ పాల్ చట్టం,పోక్సో చట్టం, గృహ హింసా చట్టం,వయో వృద్ధుల సంక్షేమ చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం విద్యా హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అయన అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పై చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి కావున వాటినీ రక్షించటానికి మేధావులు, విద్యావంతులు, ఆర్టిఐ కార్యకర్తలు, క్రియాశీలక పాత్ర పోషించి దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందురు రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు. ఈ సందర్భంగా కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతు స్వచ్ఛందంగా తన గెలుపుకు కృషి చేస్తున్న మేధావులు, విద్యావంతులు స్వచ్ఛంద సంస్థ నాయకులు, ఆర్టీఐ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర నాయకులు వై కృష్ణారెడ్డి, ఎమ్ఏ కుర్షీద్ పాషా, జి ముకుంద రెడ్డి, వై హేమలత, బైరు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నన్ను హత్య చేసేందుకు కుట్ర

సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

విశాఖపట్నం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): విశాఖ పట్నం జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం విశాఖ సీపీ రవీసెంకర్ కలిసి ఫిర్యాదు చేశారు. తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు. లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు లక్ష్మీనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పార్టీకి పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల కామన్ సింబల్ గా టార్చ్ లైట్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.

వికారాబాద్ జనరల్ ఆసుపత్రికి అవార్డు

ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామచంద్రయ్య

వికారాబాద్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్) వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య పరీక్షలు అందుతున్నాయని, తద్వారా ఆస్పత్రికి జాతీయ అవార్డు లభించిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలతో ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వచ్చిన వారికి నాణ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో నాణ్యత ప్రమాణాలను నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో) సంస్థ సభ్యులు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో) నియంత్రణ సంస్థ వికారాబాద్ జనరల్ ఆసుపత్రి సేవలను ప్రశంసించి అవార్డు ప్రకటించిందని తెలిపారు. ఈ శుభ సందర్భంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఐ సి టి సి సిబ్బంది అయిన శ్రీకాంత్, రవి, రత్నాకర్ లను అభినందించారు. అదేవిధంగా జిల్లా పరిధిలోని ప్రజలు మాట్లాడుతూ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డా. రామచంద్రయ్య నేతృత్వంలో జనరల్ ఆసుపత్రిలోని అన్ని వైద్య విభాగాలలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని వారి సేవలను కొనియాడుతూ వారిని ప్రశంసించారు.

అలైన్ ఫార్మసీ కంపెనీలో...

భారీ అగ్ని ప్రమాదం

- నందిగామలో ఘటన కార్మికులంతా సేఫ్
- సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే శంకర్
- కార్మికులను కాపాడిన 17 ఏళ్ల బాలుడు సాయి చరణ్

షాద్ నగర్, ఏప్రిల్26 (నిఘా న్యూస్): రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోనీ నందిగామ మండలంలో శుక్రవారం అలైన్ ఫార్మసీ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం జరిగి ప్రమదవశాత్తు ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే అగ్నికీలలు ఎగిసిపడటంతో కంపెనీ మొత్తానికి మంటలు వ్యాపించాయి. ప్రమాద సమయంలో కంపెనీలో సుమారు 100కుపైగా కార్మికులు ఉండగా ప్రాణ భయంతో చాలా మంది బయటకు పరుగులు తీశారు. అయితే దట్టమైన పొగ అలుముకోవటంతో ఎటువెళ్లలేక సుమారు 50మంది వరకు లోపలే చిక్కుకుపోయారు. కంపెనీలో వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగినట్టు ప్రత్యక్ష సాక్షులు కార్మికులు తెలిపారు. హెూమియోపతి, ఇతర మందులకు సంబంధించిన తయారీ ఇక్కడ జరుగుతాయి. వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు చెలరేగి కెమికల్ మందులపై పడడం అక్కడ మంటలు చెలరేగాయి. అదే విధంగా మందుల తయారీలో వాడే ఆల్కహాల్ సైతం 15 బ్యారెల్స్ అక్కడ ఉండడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఐదు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే పరిశ్రమను ఆనుకుని నూతనంగా నిర్మిస్తున్న షెడ్డులో వెల్డింగ్ పనులు జరుగుతుండగా మంటలు అంటుకున్నాయని మరి కొందరు కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 50 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. కొందరు కార్మికులను కిటికీల్లోంచి నిచ్చెనల సాయంతో బయటకు తీసుకొచ్చారు. అసలు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్నది తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన కంపెనీ వద్దకు తన కార్యకర్తలతో కలిసి చేరుకున్నారు సహాయ కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రాణా నష్టం జరగకుండా తన వంతు సాయం చేశారు. ఎమ్మెల్యే తక్కువ వ్యవధిలోనే సంఘటనా స్థలం వద్దకు చేరుకొని కార్మికుల ప్రాణాలు కాపాడేందుకు సత్వర చర్యలు తీసుకున్నందుకు పలు వర్గాల నుండి హర్షం వ్యక్తం అవుతుంది.

బాలుడి సాహసం..

అగ్ని ప్రమాద సమయంలో ఓ బాలుడు ధైర్య సాహసాలు ప్రదర్శించాడు. ప్రమాదాన్ని ముందుగా గుర్తించిన బాలుడు 17ఏళ్ళ సాయిచరణ్ కంపెనీ పని చేస్తున్న కార్మికులు మంటల్లో చిక్కుకున్నారు. ఆ మంటల్లో చిక్కుకున్న బాధితులను కాపాడాడు. అగ్నిప్రమాద తీవ్రతను పసిగట్టిన బాలుడు భవనం పైకి ఎక్కి తాడు కట్టాడు. కిటికి ద్వారా కార్మికులు కిందకు దిగేందుకు సాయచరణ్ సాయం చేశాడు. సాయి చరణ్ సాహసాన్ని పలువురు మనసారా అభినందించారు.

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాయి చరణ్‌ను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే శంకర్ పదివేల రూపాయలు తీసి బాలుడికి నగదు పారితోషకం బహుమానంగా ఇవ్వడానికి ప్రయత్నించగా ఆ బాలుడు నిరాకరించాడు. అసలు 17 ఏళ్ల బాలుడు సాయిచరణ్ అక్కడికి తన మిత్రుడు తల్లి కోసం వెళ్ళాడు తన మిత్రుడు తల్లి అందులో పని చేస్తుందని వాడికోసమని ఇక్కడికి వచ్చానని చెప్పాడు. అయితే అప్పుడు ఏం చేయాలో తెలియక వారిని కాపాడాలన్న ఆత్రుతతో తాడు సాయం తీసుకొని భవనంపై కట్టడం జరిగిందని చెప్పాడు. ప్రస్తుతం ఈవిషయం ఇంట్లో తెలిస్తే తమ అమ్మానాన్న రేణుక వెంకటేష్ తిడతారని దయచేసి వారికి చెప్పొద్దని ఆ బాలుడు వేడుకోవడం అక్కడ అందరిని ఆలోచింపజేసింది. ప్రాణాపాయ సమయాల్లో మనకెందుకులే అని వెళ్లిపోయే నేటి రోజుల్లో అభం శుభం తెలియని ఒక 17ఏళ్ల బాలుడు ఇలా సాటి మానవులను కాపాడేందుకు తన వంతు సాయం చేసినందుకు ప్రశంసల వెల్లువ మొదలైంది. కంపెనీలో ఎంత నష్టం జరిగిందో ఇప్పటివరకు యాజమాన్యం ప్రకటించలేదు. సంఘటన స్థలాన్ని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తదితర పోలీసు అధికారులు సందర్శించారు.

నవ్వుల పాలైన టిడిపి చేరికల డ్రామా

- పెద్ద మనిషోచ్చాడు రండని పచ్చ కండువాలు కప్పిన టీడీపీ
- మళ్లీ వైసిపి కండువాలు కప్పుకుని ఫోటోలకు ఫోజులు ఇచ్చిన నేతలు

గోకవరం, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తీరు ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. సొంత పార్టీ కార్యకర్తలే తలలు పట్టుకుంటున్నారంటే ఆ పార్టీ మానసిక పరిస్థితిని అంచనా వేయవచ్చు. గోకవరం టౌన్ అచ్చియ్యపేటలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు అంటూ టీడీపీ చేసిన బోగస్ చేరికల డ్రామాను వైసీపీ నాయకులు బట్టబయలు చేసినా తీరు మార్చుకోని టీడీపీ కృష్ణునిపాలెంలో చేరికలు అంటూ మరో బోగస్ చేరికల డ్రామా ఆడింది. వివరాల్లోకి వెళితే రెండ్రోజుల క్రితం కృష్ణునిపాలెం పంచాయితీ పరిధిలోని కొత్తూరులో జగ్గంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూ వస్తున్నారని ఆయన ఏదో మాట్లాడుతారట రండి అని బ్రతిమాలి ప్రజలను పొగుచేశారు. కాసేపు మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కండువాలు తీసుకుని అక్కడికి వచ్చిన ప్రజల మెడలో వేయబోతుండగా వారించిన ప్రజలను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనుచరులు కాసేపు ఉంచి తీసేయండి అని బతిమాలారు. తీరా ఉదయం పేపర్లో కొత్తూరులో వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరికలని వార్తలు రావడంతో ప్రజలు నిర్ఘాంతపోయి టీడీపీ బోగస్ చేరికలపై ఆగ్రహించి స్థానిక వైసీపీ నాయకులని సంప్రదించి జరిగిన విషయాన్ని చెప్పి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సమక్షంలో వైసీపీ కండువాలు కప్పుకున్నారు. మేము ఎప్పుడు వైసీపీ కార్యకర్తలమే అని టీడీపీ బోగస్ చేరికలతో మమ్మల్ని వైసీపీ నుంచి వేరుచేసినట్టు డ్రామా రక్తికట్టించే ప్రయత్నం చేస్తుందని ఇలాంటి వైఖరి జగ్గంపేటలో ఉనికి కోల్పోతున్న టీడీపీ కి ఊపు తేవచ్చు గానీ ప్రజల్లో టీడీపీ నవ్వులపాలు అవుతుందని వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలే కానీ ఇలాంటి పనులు చేయకూడదని మా మద్దత్తు తోట నరసింహంకే అని,మా ఓటు ఫ్యాన్ గుర్తుకే అని తోట నరసింహం చలమలశెట్టి సునీల్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కష్టపడతామని 2014,2019 ఎన్నికల్లో ఇచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ కృష్ణునిపాలెం నుంచి ఇస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున వైసీపీ కార్యకర్తలు, నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వీహెచ్ ఇంటిముందు కాంగ్రెస్ నేతల నిరసన

కాంగ్రెస్ లో ఇటీవల చేరిన యాసీన్ షరీఫ్ పై అధిష్టానానికి ఫిర్యాదు

అంబర్ పేట్, ఏప్రిల్ 26 (నిఘా న్యూస్): కాంగ్రెస్ నాయకుడి ఇంటి ముందు కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనలకు, నిరసనకు దిగడం ఆ పార్టీలోనే చెల్లుతుంది. బిఆర్ఎస్, బిజెపి, ఇతర పార్టీల కార్యకర్తలు ఏదేనీ సందర్భం వచ్చినప్పుడు ప్రతిపక్ష పార్టీల నేతల ఇండ్ల ముందు నిరసనలకు దిగడం పరిపాటి. అయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాత్రం సొంత పార్టీ నాయకుల ఇళ్ల ముందు ముందు నిరసనలకు దిగుతుంటారు. ఇటీవల అంబర్ పేటలో ఇదే జరిగింది. గత బుధవారం సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమానికి అంబర్ పేట నుండి బయలుదేరిన ర్యాలీలో ముస్లింలకు చోటు కల్పించలేదని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ యాసీన్ షరీఫ్ కార్యకర్తలతో కలిసి మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఇంటి ముందు నిరసనకు దిగి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఇటీవల బిఆర్ఎస్ నుంచి వలస వచ్చి పదవి పొందిన యాసిన్ షరీఫ్ విహెచ్ ఇంటి ముందు నిరసనలకు దిగడం పట్ల సీనియర్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇవేమీ కొత్తవి కాదని, నిన్న మొన్న వచ్చిన యాసిన్ షరీఫ్ ఇలాంటి జిమ్మిక్కులు చేస్తే చూస్తూ ఊరుకోమని వారు అంటున్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి ఫిర్యాదు చేయనున్నట్లు సీనియర్ కార్యకర్తలు తెలిపారు.

రిజర్వేషన్ లపై మోడీ అబద్దాల ప్రచారం

కరీంనగర్ ఏప్రిల్ 26(నిఘా న్యూస్): ఆర్థిక సామజిక విద్యాపరంగా వెనకబాటును గుర్తించి ఇచ్చిన రిజర్వేషన్లు పదేళ్లు చేసిందేమి లేక ఓటమి అంచుల్లో ఉన్న మోడీ ఉత్తరాదిన ప్రజా ఆగ్రహం స్పష్టంగా కనిపిస్తుండటం తో కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడితే ఓట్లు రాలుతాయ బ్రామపడుతున్నాడు. అందులో భాగంగా రాజస్థాన్ లో జరిగిన ఓ ర్యాలీలో బాధ్యతరహిత్యంగా మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ ల గురించి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి ముస్లిం సమాజం లో 60 శాతం వివిధ వృత్తుల పైన ఆధారపడ్డారు. విద్య పరంగా ఆర్థికంగా, సామజికంగా ఎస్సీ ఎస్టీల కంటే వెనకబడి ఉన్నా కారణంగా అందరికి కంటే వెనకబాటులో ఉన్న 14 పేద సంచార (పాస్మాందా) ముస్లిం తెగల కు ఐదు శాతంరిజర్వేషన్ లు కల్పిస్తూ బి సి జాబితాలో కొత్త కేటగిరి – ఇ ను సృష్టించడమైనది కోర్టు సూచనలు, 50 శాతం సీలింగ్ కోట కారణంగా నాలుగు శాతంకు కుదించి ఇవ్వడం జరిగింది. ఈ14తెగలకు రిజర్వేషన్ లు కల్పిస్తూ మరొక ఆర్డినేన్స్ విడుదల చెయ్యడం జరిగింది. ముస్లిం లలో సామజికంగా విద్యాపరంగా ఉన్నంతంగా పరిగణించబడే మొగల్,పఠాన్,ఖాన్,సయ్యద్, బోహ్ర, ఖోజా, ఇరానీ,సియా, ఇలా 13 తెగలకు రిజర్వేషన్ లలో అవకాశం కల్పించడం జరగలేదు. వివిధ రాజకీయనాయకులు, జస్టిస్ పుట్టుస్వామి కమిషన్, సచ్చర్ కమిటీ,సుబ్రహ్మణ్యం కమిషన్, బి.ఎస్.రాములు కమిషన్లు అన్ని కూడా ముస్లిం తెగలలో ఉన్న పేదరికం చాలా స్పష్టంగా తెలియజేసాయి. నివేదికల ఆధారంగా రిజర్వేషన్ లు కల్పించడం జరిగింది. ఇక్కడ మత పరంగా ఇవ్వడము అస్సలు జరగలేదని అందరికి తెలిసినదే అయిన విభజన రాజకీయాలు చెయ్యడంలో అరితేరిన బీజేపీ అబద్ద ప్రచారాలు చేసి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుంది. ఒక ప్రక్కన మోడీ పాస్మాందా ముస్లింల అభివృద్ధి బీజేపీ మాత్రమే చేస్తుంది అంటూనే మరో పక్క పస్మాందా ముస్లింల రిజర్వేషన్ ల పైన దిగజారుడు వాఖ్యలు చెయ్యడం రెండు నాలుకల ధోరణికి అద్దం పడుతుంది. కుల, మత, ప్రాంత,బందుప్రీతి, లేకుండా పాలన కొనసాగిస్తాను అని రాజ్యాంగం పైన ప్రమాణం చేసి ఇలాంటి వివాదాస్పద స్పీచ్ లు ఇస్తూ ఎన్నికల నియామవాళిని ఉల్లంఘించే వారి పైన ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలి. కుల మతాలను రాజకీయాలకు వాడుకునే వారికీ ఏ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించకుడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ షబ్బీర్ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎండీ తాజుద్దీన్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ కలిమోద్దీన్ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ నూరుద్దీన్ సంచార ముస్లిం జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్ సంచార ముస్లిం జిల్లా యూత్ ప్రెసిడెంట్, కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అలీ పాష కొత్తపల్లి మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఇమామ్, మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, వాజీద్, జమీర్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com